

సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ అంబరీష

## వైద్యులు సమయపాలన పాటించాలి

**డీఎంహెచ్‌వో డాక్టర్ అంబరీష**

డోర్నకల్, నవంబర్ 18: వైద్యులు సమయపాలన పాటించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ అంబరీష అన్నారు. శనివారం మండలంలోని ముల్కలపల్లి, మన్నెగూడెం, తోడేళ్లగూడెం గ్రామాల్లో హెల్త్అండ్ వెల్నెస్ సెంటర్లను ఆయన సందర్శించారు. అనంతరం డోర్నకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వందశాతం సుఖ ప్రసవాల సంఖ్య పెంచాలని, ఏఎన్ఎంలు బాధ్యతాయుతంగా పనిచేసి, ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాలు జరిగేందుకు కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేయాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, సీహెచ్‌వో కృష్ణార్జున రావు, డీపీవో రుక్ముద్దీన్, పీహెచ్‌సీ వైద్యాధికారిణి సద్విజ, సీహెచ్‌వో వీరబాబు, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## కేసముద్రంలో పోలీసుల కవాతు



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

కేసముద్రం: మండల కేంద్రంలో శనివారం పోలీసులు కవాతు నిర్వహించారు. ధన్నసరి, ఉప్పరపల్లి గ్రామాల్లో పోలీస్ బలగాలు ర్యాలీగా వెళ్లాయి. ఈ సందర్భంగా డీఎస్పీ సత్యనారాయణ మాట్లాడుతూ.. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు, ఎన్నికలపై ప్రజలకు విశ్వాసం కల్పించేందుకు కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించినట్లు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఐ నరేశ్, ఎస్సై తిరుపతి, సీఆర్‌పీఎఫ్, పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.


# బీఆర్ఎస్‌తోనే గిరిజనుల అభివృద్ధి

- **తండాలు, గూడేలను జీపీలుగా చేసిన సీఎం కేసీఆర్**
- **పోడు హక్కుపత్రాలు అందజేసిన ఘనత ముఖ్యమంత్రిదే..**
- **వీధివీధినా సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణం**
- **ప్రజాప్రతినిధులు, నాయకులు**

ఇనుగుర్తి, నవంబర్ 18: స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తండాలు, గూడేలను గ్రామ పంచాయతీలుగా చేసిందని, అటవీ భూములను పోడు చేసుకుంటున్న గిరిజనులకు హక్కుపత్రాలు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం లాలుతండాలో బీఆర్ఎస్ మహబూబాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే శంకర్‌నాయక్ గెలుపు కోరుతూ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మ్యానిఫెస్టోలో పొందుపర్చిన పథకాలను వివరిస్తూ గిరిజన ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గిరిజనులు అన్ని విధాలుగా అభివృద్ధి చెందారని, తండాలకు ఎన్నికల ప్రచారానికి వెళ్తే గిరిజనులు బీఆర్ఎస్ నాయకులకు బ్రహ్మరథం పడుతున్నారని పేర్కొన్నారు. గతంలో తండాలకు పోవాలంటే గుంతల డొనుక బాటల్లోంచి తీవ్ర ఇబ్బందులు పడుతూ పోయేవారమని, నేడు బీటీ రోడ్లపై ఆనందంగా వెళ్తున్నామని చెబుతున్నారని తెలిపారు. గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చి వారి జీవితాల్లో సీఎం కేసీఆర్ వెలుగులు నింపారని, నేడు వ్యవసాయాన్ని పండుగలా చేస్తున్నారని వివరించారు. గిరిజనుల అభివృద్ధికి కృషి చేసిన కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేయడానికి, శంకర్‌నాయక్ విజయం కోసం ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరాడు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు తండాలకు వచ్చి మాయమాటలు చెబితే నమ్మొద్దని, వారు అధికారంలో ఉన్నప్పుడు చేయనివి ఇప్పుడెలా చేస్తారని ప్రశ్నించాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, సర్పంచులు బానోత్ రామన్న నాయక్, అరుణా హరిచంద్‌నాయక్, దార్ల రామ్మూర్తి, ఉపసర్పంచ్ నరేందర్, వీరునాయక్, బేతమల్ల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి గండు నాగన్న పాల్గొన్నారు.



కేసముద్రం: కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఇనుగుర్తి: మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న మహేందర్‌రెడ్డి, నాయకులు



మహబూబాబాద్ రూరల్ : కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ నాయకులు

***సంక్షేమ పథకాలతో పేదలకు లబ్ధి***

మహబూబాబాద్ రూరల్ : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ఎంతో మందికి లబ్ధి చేకూరుతున్నదని బీఆర్ఎస్ బీసీ మండల నాయకుడు నలమాస సుధాకర్ అన్నారు. శనివారం జంగిలికొండ గ్రామంలో మ్యానిఫెస్టో కరపత్రాలు పంచుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సమైక్య పాలనలో నిరుపేదలను పట్టించుకోలేదని, సీఎం కేసీఆర్ అనేక మందికి డబుల్ బెడ్ రూం ఇండ్లు అందించారన్నారు. కల్యాణలక్ష్మి, ఆసరా పింఛన్ అందించి అండగా నిలిచారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పూజల శ్రీనివాస్, వెంకన్న, సంజీవ, వీరయ్య, వెంకన్న పాల్గొన్నారు.

***పార్టీలకు అతీతంగా అభివృద్ధి, పథకాలు***

కేసముద్రం: బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉంటేనే రాష్ట్రానికి రక్షణ కలుగుతుందని పార్టీ మండల అధికార ప్రతినిధి మోడెం రవీందర్‌గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని కల్వల గ్రామంలో పార్టీ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రంలో రైతుబంధు, రైతు బీమా, 24 గంటల విద్యుత్ సరఫరా అమలు చేయడం లేదనే విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ఎడారిగా మారిన తెలంగాణ కేసీఆర్ పాలనలోనే సస్యశ్యామలంగా మారిందన్నారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే రూ.400కే గ్యాస్, ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో శింగంశెట్టి ఏకాంతం, కూన భద్రాద్రి, ఏదునూరి శ్రీనివాస్, కుదరుపాక ఉపేందర్, రాజుల గుట్టయ్య, మార్గం యాదగిరి, నలమాల శ్రీనివాస్, చీకటి సతీశ్, మురగుండ్ల గాలయ్య, మోడెం యాదగిరి, జల్లె అనిల్, బొడ్డు వెంకటేశ్, కుదురుపాక నరేశ్, జల్లె వెంకటేశ్ పాల్గొన్నారు.



సోషల్ మీడియా ఇన్‌చార్జుల సమావేశంలో మాట్లాడుతున్న తేజస్విని, సూర్యచంద్ర

# కేసీఆర్‌తోనే పేదలకు సంక్షేమ పథకాలు

- **సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేయాలి**
- **ఎమ్మెల్యే శంకర్‌నాయక్ కుమార్తె తేజస్విని, కుమారుడు సూర్యచంద్ర**

కేసముద్రం, నవంబర్ 18: సీఎం కేసీఆర్ అధికారంలో ఉంటేనే రాష్ట్రంలో పేదలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేరుతున్నాయని, పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, ప్రవేశపెట్టిన పథకాలను సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయాలని బీఆర్ఎస్ మహబూబాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ కుమార్తె తేజస్విని, కుమారుడు సూర్యచంద్ర అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల సోషల్ మీడియా ఇన్‌చార్జులతో నిర్వహించి సమావేశంలో వారు మాట్లాడారు. కేసీఆర్ అంటేనే నమ్మకమని, వెనుకబడిన గిరిజన ప్రాంతమైన మానుకోటను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మహబూబాబాద్‌లో చేసిన అభివృద్ధి గురించి సోషల్ మీడియాలో వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసేవిధంగా చూడాలన్నారు. సమావేశంలో గణపురపు రమేశ్, శతకోటి నరేశ్, శ్రీనివాస్, సుమన్ యాదవ్, తారాసింగ్, భీమానాయక్, మహేశ్, బదావత్ గణేశ్, రాకేశ్‌రెడ్డి, పోలెపాక రాజు, రమేశ్, బోడా రాజు, సురేశ్ నాయక్, పాషా, ప్రశాంత్, సోషల్ మీడియా ఇన్‌చార్జులు తదితరులు పాల్గొన్నారు.

## చెక్‌పోస్టుల వద్ద నగదు స్వాధీనం

డోర్నకల్, నవంబర్ 18: డోర్నకల్‌లో ఎస్సీ, బీసీ కాలనీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టీ చెక్ పోస్టు వద్ద ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న నగదును శనివారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఖమ్మం నుంచి డోర్నకల్‌కు ఆటోలో వస్తున్న అశోక్‌రెడ్డి వద్ద రూ.66,800ను గుర్తించారు. ముల్కలపల్లి చెక్‌పోస్టు వద్ద మహబూబాబాద్ నుంచి ఖమ్మంకు టాటా ఏస్ వాహనంలో వెళ్తున్న నాగేశ్వరరావు వద్ద రూ.51వేలను గుర్తించారు. నగదుకు సంబంధించి ఎలాంటి బిల్లులు లేకపోవడంతో వాటిని సీజ్ చేసినట్లు చెక్ పోస్టు సిబ్బంది తెలిపారు.

# బయ్యారంలో బీఆర్ఎస్ ముమ్మర ప్రచారం



కంబాలపల్లిలో ప్రచారం చేస్తున్న పార్టీ నాయకులు

బయ్యారం నవంబర్ 18: బీఆర్ఎస్ ఇల్లెందు అభ్యర్థి, ఎమ్మెల్యే హరిప్రియా నాయక్ గెలుపు కోరుతూ మండలంలో పార్టీ నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి మ్యానిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ, కరపత్రాలు పంచుతూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాని కోరారు. బయ్యారంలో పార్టీ మండల అధ్యక్షుడు తాత గణేశ్, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు కొండ్రెడ్డి సోమిరెడ్డి, బాలాజీ పేట, ఉప్పలపాడులో యూత్ నాయకులు వెంకన్న, లక్ష్మణ్ నాయక్, రామచంద్రపురంలో గుగులోత్ సురేశ్, కంబాలపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు హలావత్ బాలు ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో వినోద్, నారాయణ, భాస్కర్‌రాజు, మాధవరావు, రంగయ్య, జీవన్‌ప్రసాద్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉత్తమమైనది

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 18: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉత్తమమైనదని గాదె రుక్మారెడ్డి పాఠశాల డైరెక్టర్ కమ్మగాని కృష్ణమూర్తి అన్నారు. శనివారం పాఠశాలలో బాలల దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రీనా గోపికృష్ణ, రజితా మాధవ్ తదితరులు పాల్గొన్నారు.



స్వయం పాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

## మండల సభ వాయిదా

నెల్లికుదురు, నవంబర్ 18: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశాన్ని కోరం లేక వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి తెలిపారు. శుక్రవారం సమావేశానికి నెల్లికుదురు ఎంపీటీసీ వెన్నాకుల వాణి, శ్రీరామగిరి ఎంపీటీసీ ఆదూరి సుభాషిణి, చిన్నముప్పారం ఎంపీటీసీ కదిర జగన్ మాత్రమే హాజరయ్యారని, కోరంలేక వాయిదా వేసిన విషయం తెలిసిందే. శనివారం ఉదయం 11 గంటలకు నిర్వహించిన సమావేశానికి మధ్యాహ్నం 12 గంటలు అయినా శ్రీరామగిరి ఎంపీటీసీ ఆదూరి సుభాషిణి ఒక్కరే హాజరవ్వడంతో కోరంలేక మండల సభను వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ ప్రకటించి ముగించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శేషాద్రి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.